ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం, మార్చి 24, 2026 పేజీలు : 8

## అడవులను కాపాడితేనే

# దేశం సుస్థిరం

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర




**కామారెడ్డి ప్రతినిధి మార్చి 23. (ప్రజాజ్యోతి)** అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ అటవీ దినోత్సవం, పిచ్చుకల దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ముందుగా కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ కార్యాలయం నుండి డిగ్రీ కళాశాల వరకు అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో

- మిగతా 2లో..

### చేయూత పథకంలో కోతలు, బలవంతపు

# నిబంధనలు?

- -కామారెడ్డి గ్రామీణ తపాల కార్యాలయంపై సంచలన ఆరోపణలు
- - లబ్ధిదారుల ఆగ్రహ జ్వాలలు



కామారెడ్డి, రూరల్ మార్చి 23 (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రతను బలోపేతం చేయడానికి అమలు చేస్తున్న చేయూత పథకం కామారెడ్డి జిల్లా కేంద్రంలో వివాదాస్పదంగా మారింది. జిల్లా కేంద్రంలోని గ్రామీణ తపాలా పోస్ట్ ఆఫీస్‌లో పథకం అమలులో తీవ్రమైన లోపాలు, అవకతవకలు జరుగుతున్నాయని లబ్ధిదారులు సంచలన ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు విరుద్ధంగా, ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలు పూర్తిగా చేరడం లేదని, తపాలా సిబ్బంది వ్యవహారం వల్ల పేదలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోతున్నారు.

- మిగతా 2లో..

## ఊపందుకున్న

# ఉపాధి పనులు

- -పనిచేసిన కూలీలకు పైసలు కరువు....
- -పైసలు రాక ఫీల్డ్ అసిస్టెంట్ ల పై కూలీల మొండిపాటు
- -గడ్డపారలు చదును చేసేదెలా..? ఇల్లు గడిచేదెలా..?
- -ఫోటో క్యాప్చర్ రాక ఇబ్బంది పడుతున్న కూలీలు..
- -సందిగ్ధంలో కూలీల భత్యం.

**సదాశివనగర్, మార్చి 23 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల వ్యాప్తంగా గ్రామీణ ప్రాంత కూలీల వలసలను నిరోధించేందుకు, ఉన్న ఊరిలోనే పనులు కల్పించే సదుద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోంది. పంట పొలాలు చదును చేయడం, చెరువులు, కుంటలు, బావుల్లో పూడిక తొలగించడం, వ్యవసాయ క్షేత్రాలకు రహదారులు వేయడం, హరితహారంలో మొక్కలు నాటడం, వాటికి కంచె లు ఏర్పాటు చేయడం వంటి తదితర పనులు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు కూలీల సంఖ్య పెంచి జోరుగా పనులు కల్పిస్తున్నారు కూలీలు కల్పించిన

- మిగతా 2లో..



# ఊపందుకున్న ఉపాధి పనులు



పనులను చేస్తున్నారు కూలీల సంఖ్య పెరగడం వల్ల ఫీల్డ్ అసిస్టెంట్లు సంతోషంగా పని కల్పిస్తూ కూలీలకు తగు సూచనలు ఇస్తున్నారు నెలలుగా పనులు కొనసాగుతున్న నేటికీ చేసిన పనులకు పైసలు రాక ఫీల్డ్ అసిస్టెంట్ లపై కూలీలు చేసిన పనులకు పైసలు రాక మొండి పడుతున్నారు.
ఏటా అమలు చేసే ఉపాధి హామీ పనులకు ఈ సంవత్సరం పనులు మొదలైనప్పటికీ నేటికీ పైసలు అందక గడ్డపారులు చదును చేసేదెలా ఇల్లు గడిచేదెలా అంటూ ఫీల్డ్ అసిస్టెంట్ లపై మొండి పడుతున్నారు.

ఊపందుకున్న ఉపాధి పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు:---

పల్లెల్లో ఊపందుకున్న పనులను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. కూలీలకు తగు సూచనలు ఇస్తున్నారు.
రోజు రోజుకు కూలీల సంఖ్య పెరుగు తుండగా పంచాయతీ కార్యదర్శులు పని జరిగే ప్రదేశాన్ని పర్యవేక్షిస్తున్నారు. కానీ కూలీలకు డబ్బులు రాక సందిగ్ధంలో కూలీలు ఉన్నారంటూ మండల అధికారులతో చర్చించింది లేదు కూలీలకు డబ్బులు ఇప్పించింది లేదు మండుటెండలో పనులు చేసి పైసలకు ఎదురు చూడాల్సిందే నా అంటూ కూలీలు వాపోతున్నారు.

పనుల ప్రదేశంలో వసతులు కల్పించని అధికారులు:--

ఉపాధి పనులు జరిగే చోట నీడ సౌకర్యం కరువు...
పని ప్రదేశంలో చలువ పందిళ్లు కరువు...
కూలీలకు మంచి నీటి సౌకర్యం కరువు...
పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు కరువు...
పని ప్రదేశంలో గాయాలు అయితే ప్రథమ చికిత్స కిట్లు కరువు...

పని ప్రదేశంలో పైన ఉన్న వసతులు కల్పించకుండానే అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు. పని ప్రదేశంలో పైనున్న వసతులు కల్పిస్తూ కూలీలకు వసతులు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం విధించింది విధితమే పనిచేసిన కూలీలకు పైసలు అందక మండల వ్యాప్తంగా నిరాశకు గురవుతున్నారు.

పని ప్రదేశంలో ఫోటో క్యాప్చర్ రాక అవస్థలు పడుతున్న కూలీలు:--

పని ప్రదేశంలో ఫోటో క్యాప్చర్ రక పనిచేసే కూలీలకు ఇబ్బందికరంగా మారింది పనిచేసింది బాగానే ఉంది ఫోటో క్యాప్చర్ రాక ఇబ్బందిగా ఉంది ఫోటో క్యాప్చర్ రాక నా ఫోటో నీ ఫోటో అంటూ కూలీలు ఒకరిపై ఒకరు కోపగించుకుంటున్నారు. పని ప్రదేశంలో ఫోటో క్యాప్చర్ ను తొలగించి పాత మాదిరిగానే అమలు చేయాలని కూలీలు కోరుచున్నారు.
మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేసిన పైసలు కూలీలకు వెంటనే అందించాలని పై అధికారులను కూలీలు కోరుచున్నారు.

## చేయూత పథకంలో కోతలు, బలవంతపు నిబంధనలు?

ప్రభుత్వం ఇచ్చేది ?2016... చేతికి వచ్చేది ?2000 మాత్రమే!
చేయూత పథకం కింద ప్రభుత్వం ప్రతి లబ్ధిదారుకు ?2016 అందజేస్తుండగా, గ్రామీణ తపాల కార్యాలయంలో మాత్రం కేవలం ?2000 మాత్రమే చెల్లిస్తున్నారని బాధితులు చెబుతున్నారు. మిగిలిన ?16 గురించి అడిగితే స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.
ఈ చిన్న మొత్తాన్ని పట్టించుకోకపోయినా, వందలాది లబ్ధిదారుల విషయంలో ఇది పెద్ద మొత్తంగా మారుతుందని, దీని వెనుక ఉన్న అసలు కారణం ఏమిటో తెలుసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
పింఛన్ కోసం ఒత్తిడి -- ఖాతా తప్పనిసరి, పాలసీ తప్పనిసరి?
లబ్ధిదారులు చెబుతున్న మరో ముఖ్య అంశం---పింఛన్ పొందాలంటే తప్పనిసరిగా పోస్ట్ ఆఫీస్‌లో సేవింగ్స్ అకౌంట్ తెరవాలని, లేకపోతే డిపాజిట్ చేయాలని, పాలసీ తీసుకోవాలని సిబ్బంది ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆరోపిస్తున్నారు.
ప్రభుత్వ మార్గదర్శకాల్లో లేని ఈ నిబంధనలను బలవంతంగా అమలు చేయడం వల్ల పేదలు మరింత కష్టాల్లో పడుతున్నారని వారు తెలిపారు.
వృద్ధులు, మహిళలు, వికలాంగులే ప్రధాన బాధితులు
ఈ వ్యవహారం వల్ల అత్యంత నష్టపోతున్న వారు వృద్ధులు, మహిళలు, వికలాంగులు.
పింఛన్ కోసం పోస్ట్ ఆఫీస్ చుట్టూ గంటల తరబడి తిరగాల్సి వస్తోందని, సరైన సమాచారం లేకపోవడంతో అయోమయంలో పడుతున్నామని లబ్ధిదారులు చెబుతున్నారు. కొంతమంది భయంతో సిబ్బంది చెప్పినట్లు ఖాతాలు తెరిచి, అవసరం లేకున్నా డిపాజిట్లు కూడా చేస్తున్నారని సమాచారం.
"ఇవ్వకపోతే పింఛన్ లేదు" -- బెదిరింపుల ఆరోపణలు
కొంతమంది లబ్ధిదారులు మరింత తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.
"పోస్ట్ ఆఫీస్‌లో ఖాతా లేకపోతే పింఛన్ ఇవ్వం", "పాలసీ తీసుకోకపోతే మీ డబ్బు ఆగిపోతుంది" అంటూ సిబ్బంది బెదిరిస్తున్నారని వారు చెబుతున్నారు. ఈ విధమైన ఒత్తిళ్లు ప్రజలపై మానసికంగా కూడా ప్రభావం చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ప్రజల్లో ఆగ్రహం -- పారదర్శకత ఎక్కడ?
ఈ ఘటనలతో స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.
ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు అమలు దశలో ఈ విధంగా దెబ్బతింటే, ప్రజల నమ్మకం దెబ్బతింటుందని వారు అంటున్నారు."మాకు రావాల్సిన డబ్బు పూర్తి ఇవ్వాలి... ఎలాంటి బలవంతపు నిబంధనలు వద్దు" అని లబ్ధిదారులు స్పష్టం చేస్తున్నారు.
తక్షణ విచారణకు డిమాండ్ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, గ్రామీణ తపాల కార్యాలయంలో జరుగుతున్న చర్యలపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.
సంక్షేమ పథకాల అసలు లక్ష్యం నెరవేరాలంటే...
చేయూత వంటి పథకాలు పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాలంటే, అమలు స్థాయిలో పారదర్శకత, బాధ్యత, నిజాయితీ తప్పనిసరి.
లబ్ధిదారులకు పూర్తి మొత్తంలో ప్రయోజనం చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా లబ్ధిదారులకు ప్రయోజనం చేరే విధానాలు బలోపేతం చేయాలని సామాజిక వర్గాలు సూచిస్తున్నాయి.
ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా?
లేకపోతే లబ్ధిదారుల సమస్యలు అలాగే కొనసాగుతాయా? అన్నది వేచి చూడాలి.

## అడవులను కాపాడితేనే దేశం సుస్థిరం




జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, "మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెంపొందించవచ్చని కళాశాలలో ఉన్న ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ప్రతి పుట్టినరోజున ఒక మొక్క నాటడం అలవాటు చేసుకోవాలి" అని సూచించారు. "అటవీ సంరక్షణే దేశ సంరక్షణ" అనే నినాదంతో ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. పిచ్చుకల సంరక్షణపై కూడా దృష్టి సారించాలని, ఇంటి వద్ద నీటి గిన్నెలు ఉంచడం, చిన్న గూళ్ల ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.
జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, "ప్రాణవాయువు లేకుండా మానవ జీవనం సాధ్యం కాదు. అడవులు, చెట్లు మన జీవనాధారాలు. ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది" అని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించాలని, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో ముందుండాలని పిలుపునిచ్చారు.
అటవీ శాఖ అధికారిణి నిఖిత, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ప్రిన్సిపల్ తదితర అధికారులు పర్యావరణ పరిరక్షణకు తమ మద్దతు తెలిపారు. పోలీస్, అటవీ శాఖ అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
సమావేశం లో సారధి కళాకారులు తమ గీతాలతో "చెట్టూ చెట్టమ్మను నేను... చెట్టును నేనురా... మనిషి మనుగడకు జీవం పోసే అమ్మ" వంటి నినాదాలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అటవీ సంరక్షణ, పరిరక్షణ పోస్టర్ ను ఆవిష్కరించారు.

## మాక్లూర్ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

**నిజామాబాద్ రూరల్: మార్చ్, 23 (ప్రజా జ్యోతి)**
మాక్లూర్ మండలం మాక్లూర్ గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్ గారి మాతృమూర్తి ఇటీవల మరణించడంతో, వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాట్‌పల్లి నగేష్ రెడ్డి సర్పంచ్ వెంకటేశ్వర్ ను కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి వ్యక్తం చేశారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి ధైర్యంగా నిలవాలని సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాక్లూర్ మండల అధ్యక్షుడు రవి, డిచ్‌పల్లి మాజీ ఎంపీపీ నర్సయ్య, మండల ఓబీసీ సెల్ నాయకుడు భాస్కర్, సొసైటీ మాజీ చైర్మన్ రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ నర్సాగౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పీర్సింగ్ నాయక్, 2వ డివిజన్ నాయకుడు గంగాధర్, ఎస్టీ సెల్ యూత్ అధ్యక్షుడు రాజు నాయక్, జనరల్ సెక్రటరీ విట్టల్, జైల్సింగ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రాజంపేటలో పదో తరగతి పరీక్షల్లో మాస్ కాపీయింగ్ ఆరోపణలు





**-విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు**

**- కఠిన చర్యలు తీసుకోవాలంటూ తల్లిదండ్రుల డిమాండ్**

**రాజంపేట మార్చి 23 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలోని పదో తరగతి పరీక్షా కేంద్రంలో మాస్ కాపీయింగ్ జరుగుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పరీక్షలను కఠినంగా నిర్వహించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరీక్షా కేంద్రంలో సెల్‌ఫోన్లకు అనుమతి లేకపోయినా, కొందరు ఉపాధ్యాయులు మరియు సిబ్బంది వాటిని అనుమతిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని సమాచారం. పరీక్ష ప్రారంభమైన కొద్దిసేపటికే ప్రశ్నపత్రాల ఫోటోలు బయటకు వెళ్లి, సమాధానాలు సిద్ధం చేసి కొంతమంది విద్యార్థులకు అందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఒక విధంగా, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మరో విధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ర్యాంకుల కోసం ప్రైవేట్ పాఠశాలలు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ప్రశ్నపత్రాల లీక్ ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ, పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అవి అమలు కావడం లేదని విమర్శిస్తున్నారు. మూడు నుంచి నాలుగు రోజుల విరామంతో పరీక్షలు నిర్వహించడం విద్యార్థుల నైపుణ్యత పెంపొందించేందుకు ఉద్దేశించినప్పటికీ, కొందరు ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల ఆ లక్ష్యం దెబ్బతింటోందని అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి సంఘటనలు విద్యావ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయని, సంబంధిత పరీక్షా కేంద్రాలపై నిఘా పెంచి, మాస్ కాపీయింగ్‌ను పూర్తిగా అరికట్టాలని తల్లిదండ్రులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా షహీద్ దివస్ పాదయాత్ర






**బాన్సువాడ ఆర్‌సి, మార్చి 23 (ప్రజా జ్యోతి)**

అమరవీరుడు భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని మేరా యువ భారత్ ఆధ్వర్యంలో షహీద్ దివస్ పదయాత్ర ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నుండి దేశాయిపేట చౌరస్తా వరకు విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీ చేపట్టి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమాన్ని నసురుల్లాబాద్ ఎస్సై రాఘవేంద్ర, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రాణుతి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సునీల్ రాథోడ్ సంయుక్తంగా ప్రారంభించారు. ర్యాలీలో విద్యార్థులు దేశభక్తి నినాదాలతో మార్మోగించారు.కార్యక్రమంలో ప్రసంగించిన ప్రిన్సిపాల్ ప్రాణుతి, స్వాతంత్ర్య సమరంలో భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు చేసిన త్యాగాలను గుర్తుచేశారు. నేటి యువత ఈ మహనీయులను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఎస్ఎన్ఆర్‌కే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటంలో అతి పిన్న వయస్సులోనే ప్రాణత్యాగం చేసిన ఈ ముగ్గురు వీరుల త్యాగం చిరస్మరణీయమని అన్నారు. 1931 మార్చి 23న వీరు చిరునవ్వుతో ఉరిశిక్షను స్వీకరించడం దేశ చరిత్రలో అజరామరమైన ఘట్టమని పేర్కొన్నారు.సునీల్ రాథోడ్ మాట్లాడుతూ, అన్యాయం పెరిగినప్పుడు ప్రజా పోరాటం అనివార్యమవుతుందని, దేశ స్వేచ్ఛ కోసం అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని తెలిపారు. షహీద్ దివస్‌ను దేశవ్యాప్తంగా నిర్వహిస్తూ యువతలో దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఎస్సై తాజుద్దీన్, కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ లీలావతి, స్వర్ణలత, శాంతి, జయసుధ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల రుణాల చెల్లింపుపై అవగాహన ర్యాలీ

**రాజంపేట మార్చి 23 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో మండల సమైక్య కార్యాలయం ఆధ్వర్యంలో మహిళా సంఘాల రుణాల చెల్లింపుపై అవగాహన సమావేశం నిర్వహించారు. మండలంలో ఎక్కువగా నిల్వబాకీలు ఉన్నందున, వాటిని వెంటనే చెల్లించాలని సమైక్య అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు తీర్మానించారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, కార్యదర్శి అశోక్ కుమార్, మండల సమైక్య బాధ్యులు రాజా రెడ్డి, సమైక్య అధ్యక్షురాలు సుతారి లక్ష్మి, కార్యదర్శి లతా, కోశాధికారి లావణ్య ఆధ్వర్యంలో రాజంపేట గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ ప్రారంభించారు. మండల సమైక్య కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, ఐలమ్మ విగ్రహం, బస్టాండ్ ప్రాంతాల మీదుగా సాగింది. మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను వెంటనే చెల్లించాలని, బయట వ్యక్తుల వద్ద అప్పులు తీసుకోకుండా సంఘాల ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు పొందాలని అవగాహన కల్పించారు. బస్టాండ్ ప్రాంగణంలో సమావేశం నిర్వహించి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతం దృష్ట్యా ప్రతి సభ్యురాలు బకాయిలు చెల్లించాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, మండల సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి లో 96 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 23. (ప్రజాజ్యోతి)**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ సమస్యలపై వచ్చిన ఆయా శాఖలకు సంబంధించిన 96 అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి లో ఏసీఎల్బీ మధుమోహన్, సీఈఓ చందర్, ఆర్డీఓ వీణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో బీసీలకు న్యాయం చేయాలి

### గాండ్ల సుధీర్ కుమార్



**బాన్సువాడ ఆర్ సి, మార్చి 23 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో బీసీ వర్గాలకు తగిన ప్రాధాన్యం కల్పించలేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జి గాండ్ల సుధీర్ కుమార్ విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా బీసీలను నిర్లక్ష్యం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీల అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం ?20,000 కోట్ల కేటాయింపులు చేస్తామని ప్రకటించినప్పటికీ, ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం ?12,000 కోట్లకే పరిమితం చేయడం దురదృష్టకరమని తెలిపారు. అదేవిధంగా, బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని చెప్పి అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఖరిని స్పష్టంగా చూపిస్తోందన్నారు.రాష్ట్రంలో సుమారు 60 శాతం జనాభా ఉన్న బీసీలకు బడ్జెట్‌లో కేవలం 6 శాతం నిధులు మాత్రమే కేటాయించడం సామాజిక న్యాయానికి విరుద్ధమని ఆయన అన్నారు. మరోవైపు తక్కువ శాతం ఉన్న వర్గాల చేతిలో అధిక భాగం బడ్జెట్ ఉండటం అన్యాయమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, బీసీ వర్గాలకు తగిన న్యాయం చేయాలని గాండ్ల సుధీర్ కుమార్ డిమాండ్ చేశారు.

## గుర్జాల్ తండాలో నీటి సమస్యకు పరిష్కారం

**గాంధారి, మార్చి 23 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గుర్జాల్ తండాలో గ్రామ ప్రజల తాగునీటి సౌకర్యం కోసం బోరు త్రవ్వకాలు చేపడుతుండగా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అభ్యంతరం వ్యక్తం చేసిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆలయ కమిటీ చైర్మన్ దశరథ్ నాయక్, ఉపసర్పంచ్ ఉదల్ సింగ్ మండల తహసీల్దార్ రేణుక చౌహాన్‌కు వినతి పత్రం అందజేశారు .ఈ విషయంపై తక్షణ స్పందించిన తహసీల్దార్ రేణుక చౌహాన్, ఫారెస్ట్ అధికారులతో చర్చలు జరిపి బోరు త్రవ్వకాలకు అనుమతి ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారు. దీంతో గ్రామ ప్రజల నీటి సమస్యకు మార్గం సుగమమైంది.ఈ సందర్భంగా గ్రామస్తులు తహసీల్దార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీలు అమలు చేసేది ఎప్పుడు

## మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి మర్చి 23**

బడ్జెట్ పై సోమవారం తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఎప్పుడు అమలు చేస్తారు, అని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చాక మూడవ సారి అసెంబ్లీలో ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 3 లక్షల 24 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను చట్టం చేసి అమలు చేస్తామని చెప్పి ఈ బడ్జెట్ లో కూడా చట్టబద్ధత తేలేదన్నారు. రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ వంద శాతం చేశామని నిరూపిస్తే నేను ముక్కు నెలకు రాస్తా అని ప్రభుత్వం కి సవాల్ విసిరాడు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టిడం జరిగిందని, రైతులకు ఇచ్చే పెట్టుబడి సాయం పంటలకు పెట్టే సమయంలో కాకుండా పంటలు కోసేటప్పుడు ఇస్తుందన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు



రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదని, ఎన్నికల సమయంలో దేవుళ్ళ పై ఒట్లు వేసి దేవుళ్ళను సైతం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీలపై ఈ రెండు రోజుల్లో పార్టీ తరపున అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు పెట్టబోతున్నట్లు తెలిపారు. ఈ బడ్జెట్ పూర్తిగా పేదలకు అన్యాయం చేసే విధంగా ఉందన్నారు.

# శనగల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**రాజంపేట మార్చి 23 (ప్రజా జ్యోతి)**

రైతులకు గిట్టుబడి ధర అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాలను జిల్లా మార్క్‌ఫెడ్ డీఎం శశిధర్ రెడ్డి ప్రారంభించారు. రాజంపేట మండలం ఆర్గొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కేంద్రంలో రైతులతో కలిసి కొనుగోళ్లు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం 12 శనగల కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, ఇప్పటికే ఐదు కేంద్రాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. మిగిలిన అన్ని కేంద్రాలను త్వరలో ప్రారంభించి, రైతుల నుండి నేరుగా శనగలను కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.5,875గా ఉండగా, రైతులకు పూర్తి స్థాయిలో గిట్టుబడి ధర అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. జిల్లాలో 38,359 ఎకరాల్లో శనగ పంట సాగు కాగా, సుమారు 30,687 మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించడమే కాకుండా, విక్రయించిన శనగలకు సంబంధించిన డబ్బులను వారం రోజుల్లోనే నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు.




గతంలో మక్కల కొనుగోళ్లలో జరిగిన ఆలస్యాలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతులకు మేలు చేకూరే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

# పోక్సో కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.15,000 జరిమానా విధింపు

### - నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర అభినందించారు

కామారెడ్డి ప్రతినిధి మార్చి 23. (ప్రజాజ్యోతి)

2021లో సాతెల్లీ గ్రామంలో జరిగిన అఘాయిత్య కేసులో, నిందితుడికి 20 ఏళ్ల కఠిన శిక్ష పడేలా చేసి బాధితురాలికి న్యాయం అందించారు. 'పిల్లల రక్షణే మా ప్రాధాన్యత.. ఆపదలో ఉన్నవారు ధైర్యంగా పోలీసులను ఆశ్రయించండి, మేము మీకు అండగా ఉంటాం' అంటూ జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ప్రజల్లో భరోసా నింపారు. సాక్ష్యాధారాలతో నిందితుడిని బోనులో నిలబెట్టి 20 సంవత్సరాలు జైలుకు పరిమితమయ్యేలా చేసిన పోలీసుల కృషి, చట్టంపై సామాన్యులకు ఉన్న నమ్మకాన్ని మరింత రెట్టింపు చేసింది.

వివరాల్లోకి వెళ్తే..

21-03-2021 (ఆదివారం) నాడు స్కూల్‌కు సెలవు ఉండటంతో బాధిత బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో, సాతెల్లీ గ్రామానికి చెందిన చాకలి లక్ష్మణ్ (తండ్రి: సంగయ్య) బాలికను బలవంతంగా తన ఇంట్లోకి తీసుకువెళ్లి లైంగిక దాడికి ప్రయత్నించాడు. సాయంత్రం మార్కెట్ నుండి తిరిగి వచ్చిన తల్లికి బాలిక జరిగిన విషయాన్ని తెలిపింది. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని నిందితుడు బెదిరించినట్లు బాలిక వెల్లడించింది.ఈ ఘటనపై బాధితురాలి తల్లి యెల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలు, కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలను విచారించి నిందితుడు చాకలి లక్ష్మణ్, 30 సం: (తండ్రి: సంగయ్య, సాతెల్లీ గ్రామం)ను అరెస్ట్ చేశారు. అనంతరం అన్ని రకాల సాక్ష్యాధారాలు సేకరించి పోక్సో చట్టం కింద కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు.కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి డా. సిహెచ్. వివిఆర్ వరప్రసాద్ కేసు రుజువు అయిందని తేల్చి, నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.15,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.ఈ కేసును సమర్థంగా విచారణ చేసిన అప్పటి ఎస్‌హెచ్ఓ ఇస్మాయిల్, ఏఎస్ఐ, డీఎస్పీ కె. శశాంక్ రెడ్డి, పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. శేషు, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఎస్‌హెచ్ఓ బి. మహేష్ , సీఐ డి. రాజా రెడ్డి, డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ జి. సాయిలు ని జిల్లా ఎస్పీ అభినందించారు.



## గాంధారి లో భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు వీరమరణ దినం సందర్భంగా ఘన నివాళులు



**గాంధారి, మార్చి 23 (ప్రజాజ్యోతి)**

భారత స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు వీరమరణ దినం సందర్భంగా మంగళవారం గాంధారి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోతి రామ్ నాయక్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనలో జరిగిన దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వారు చేసిన పోరాటం దేశానికి స్వేచ్ఛను తీసుకువచ్చిందని తెలిపారు.అయితే, స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ సామాన్య ప్రజలకు పూర్తి న్యాయం జరగలేదని, దేశ సంపద కొంతమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతోందని విమర్శించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతులకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వంటి సమస్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.యువత దేశ భవిష్యత్తుకు కీలకమని, భగత్ సింగ్ ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంఘ అధ్యక్షులు ప్రకాష్ నాయక్, మండల నాయకులు సరాఫ్, కిషన్, కమ్మరి సాయిలు, కిషన్ నాయక్, రాజు నాయక్, వసంతరావు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు

**బాన్సువాడ ఆర్‌సి, మార్చి 23 (ప్రజా జ్యోతి)**




బీర్కూర్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ భవనంలో ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 26 మందికి పరీక్షలు నిర్వహించగా, ఆరోగ్య సమస్యలు గుర్తించిన 6 మందిని తదుపరి చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాలే రమేష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తించడం ద్వారా పెద్ద సమస్యలను నివారించవచ్చని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ నారమ్ ప్రవీణ్, లయన్స్ సభ్యులు సుధాకర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామస్థులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

## పిడిఎస్‌యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి

**గాంధారి, మార్చి 23(ప్రజాజ్యోతి )**

గాంధారి మండల కేంద్రంలోని బీసీ బాయ్స్ హాస్టల్‌లో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులు, యువకులు నివాళులు అర్పించారు.పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ, భగత్ సింగ్ త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శమని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజంలో అన్యాయాలు, అసమానతలపై పోరాడాలని పిలుపునిచ్చారు. సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా సామ్రాజ్యవాద, దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఖండించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, విద్యార్థులు అర్జున్, కార్తీక్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# గర్గుల్ లో ఉచిత మెడికల్ క్యాంపు

### - సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్

**కామారెడ్డి, రూరల్ మార్చి 23 (ప్రజా జ్యోతి):** ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్‌కు చెందిన మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించనున్నారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ గర్గుల్ మరియు పాలకవర్గం సభ్యులు తెలిపారు.మంగళవారం, మార్చి 24, 2026న ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం జరగనుంది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. హైదరాబాద్ మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నుండి నిపుణులైన వైద్యులు గ్రామానికి వచ్చి ప్రజలకు వైద్య సేవలు అందించనున్నారు.ఈ క్యాంపులో భాగంగా ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు వైద్యుల సంప్రదింపులు కూడా అందించనున్నారు. మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, దగ్గు, దమ్ము, జ్వరం, తలనొప్పి, ఆయాసం, ఆకలి లేకపోవడం, సర్ది, దురద వంటి వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన చికిత్సలు మరియు అవసరమైన మందులు ఉచితంగా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అలాగే చిన్నపిల్లలు మరియు రక్తహీనతతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగా మందులు అందించనున్నారు. అవసరమైతే రక్త పరీక్షలు, ఎక్స్‌రేలు, స్కానింగ్‌లు కూడా సూచించబడతాయి. సీటీ స్కాన్, మెదడు, మోకాళ్లు, నడుము సమస్యలకు సంబంధించిన ఎంఆర్‌ఐలు మరియు అవసరమైన శస్త్రచికిత్సల కోసం అర్హులైన రోగులను ఎంపిక చేసి ఆసుపత్రికి తరలించి ఉచితంగా చికిత్స అందిస్తామని డాక్టర్ల బృందం వెల్లడించింది.

ఈ అరుదైన అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గర్గుల్, చింతల దివ్య రవితేజ గౌడ్ మరియు గ్రామ పాలకవర్గం కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

# ఇస్రోజీవాడిలో హనుమాన్ మాలధారులకు పండ్ల పంపిణీ

**కామారెడ్డి రూరల్ మార్చి 23 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో భక్తి, సేవాభావం చాటుతూ హనుమాన్ మిత్ర బృందం ఆధ్వర్యంలో హనుమాన్ మాలధారులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉజ్వలంగా మార్చింది.హనుమాన్ స్వామి భక్తులు మాలధారణలో ఉన్న సందర్భంగా వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పండ్లు అందజేయడం ద్వారా మిత్ర బృందం సేవా స్ఫూర్తిని ప్రదర్శించింది. భక్తులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తి భావన మరింత పెరిగింది.ఈ కార్యక్రమంలో హనుమాన్ మిత్ర బృందం సభ్యులు చెట్కూరి రవికుమార్, వంగల విశ్వం, చెట్కూరి ప్రశాంత్, కంచర్ల నితీశ్ జస్వంత్, మహిపాల్, భాను తదితరులు పాల్గొన్నారు. వారు సమిష్టిగా ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



గ్రామ ప్రజలు హనుమాన్ మిత్ర బృందం చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి





**గాంధారి, మార్చి 23 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సమక్షంలో ఉపాధ్యాయులు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఉమాకాంత్, బాబు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ యువతలో దేశభక్తి జ్వాలలు రగిలించిన మహానుభావుడని తెలిపారు. "ఇక్విలాబ్ జిందాబాద్" నినాదంతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ప్రధానోపాధ్యాయులు రాములు మాట్లాడుతూ, 1907 సెప్టెంబర్ 28న పంజాబ్‌లో కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు భగత్ సింగ్ జన్మించారని తెలిపారు. 1919లో జరిగిన జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఆయనపై తీవ్ర ప్రభావం చూపి విప్లవ మార్గం వైపు మళ్లించిందన్నారు.ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకులపై ధైర్యంగా పోరాడిన భగత్ సింగ్ త్యాగస్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని మహనీయుల సేవలను స్మరించుకున్నారు.



# పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు

### - వెటర్నరీ డాక్టర్ రామ్ చందర్

**రామారెడ్డి మార్చ్ 23 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలంరెడ్డి పేట గ్రామంలోని పాడి పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు చేయడం జరిగినది.గాలికుంటు వ్యాధిని నివారించడానికి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిసి ప్రతి ఆరు నెలలకు ఒకసారి పాడి పశువులకు టీకాలు వేయడం జరుగుతుంది. ఇట్టి అవకాశాన్ని పాడి రైతులు ఉపయోగించుకోవాలని, ఈ కార్యక్రమంలో మొత్తం 128 పాడి పశువులకు టీకాలు వేయడం జరిగిందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామ్ చందర్ తెలిపారు. ఈరోజు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగులపల్లి రాజేందర్,ఉప సర్పంచ్ ప్రవీణ్ గౌడ్, ఎమ్మెస్ రావు వి ఎల్ ఓ, నారాయణ జె వివో, సిబ్బంది మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలలో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు

### -ఏ.సి.ఎం.ఈ సహకారంతో ఏర్పాటు
### -కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్



**సదాశివనగర్, మార్చి 23(ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం లింగంపల్లి ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ టేక్రియాల లవణ్య-రమేష్ సోలార్ పెన్సిగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల లో ఏ.సి.ఎం.ఈ సహకారంతో సోలార్ పెన్సిగ్ పనులు చేపట్టినట్లు తెలిపారు . పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తరగతి గదిలోకి,ఇంటర్వెల్, భోజన సమయంలో కోతుల బెడద ఎక్కువ గ ఉండడం వల్ల విద్యార్థిని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు అని తెలుసుకొని కోతుల బెడద నుండి విద్యార్థులను జాగ్రత్తగా ఉంచడానికి ఏ.సి.యం.ఈ సోలార్ కంపెనీ వారి సౌజన్యంతో సోలార్ పెన్సిగ్ ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల గంగారం. పాలకవర్గ సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి. పిఎస్ ప్రకాష్. జిపిఓ నవీన్ కుమార్. సోలార్ పెన్సిగ్ సైట్ ఇంజనీర్ అరుణ్ కుమార్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ నీటి దినోత్సవం




**రామారెడ్డి మార్చి 23 (ప్రజా జ్యోతి):** రామారెడ్డి మండలం అన్నారం గ్రామంలో ప్రపంచ నీటి దినోత్సవం గురించి కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించడం జరిగింది.గ్రామం లో బాలవికాస ప్రతినిధులు మరియు గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామస్తులు అందరి ఆధ్వర్యంలో ప్రపంచం నీటి దినోత్సవంను జరిపి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులతో కలిసి గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద నీటి వినియోగం నీటిని వృధా చేయకుండ అదా చేయాలి. అని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లత శ్రీనివాస్, ఉపసర్పంచ్ దయానంద్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,కృష్ణమోహన్, వార్డ్ సభ్యులు,దేవదాస్, కూడలి ఎల్లం,చాట్ల లక్ష్మణ్,బాలవికాస కమిటీ సభ్యులు,రామస్వామి, రమేష్,రాజేందర్ తలారి శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# నాగ్లూర్‌లో విద్యుత్ సమస్యకు పరిష్కారం

**గాంధారి, మార్చి 23 (ప్రజాజ్యోతి)**



గాంధారి మండలంలోని నాగ్లూర్ గ్రామంలో నెల కొన్న విద్యుత్ సమస్యకు అధికారులు పరిష్కారం చూపించారు. గ్రామంలో తక్కువ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ కారణంగా వోల్టేజ్ లోపాలు ఏర్పడి, విద్యుత్ సరఫరా తరచూ అంతరాయం కలుగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ సమస్యపై స్పందించిన అధికారులు 25 ఖవూ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో విద్యుత్ సరఫరా పరిస్థితి మెరుగుపడింది. సమస్య పరిష్కారంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కోటపల్లిలో పుట్టగొడుగుల శిక్షణ విజయవంతం

**-సర్టిఫికెట్ల పంపిణీలో పాల్గొన్న సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్**

**- గ్రామీణులకు కొత్త ఉపాధి దారులు**

**కామారెడ్డి, రూరల్ మార్చి 23 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం కోటపల్లి గ్రామంలో గ్రామీణ ప్రజల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నిర్వహించిన పుట్టగొడుగుల శిక్షణ తరగతులు ఘనంగా ముగిశాయి. నెలరోజుల పాటు సాగిన ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువత, మహిళలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టగొడుగుల సాగుపై సమగ్ర అవగాహన పొందారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహించారు.

ఈ శిక్షణలో భాగంగా పుట్టగొడుగుల సాగుకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు, విత్తనాల ఎంపిక, పెంపకం విధానాలు, తేమ మరియు ఉష్ణోగ్రత నియంత్రణ, వ్యాధుల నివారణ, దిగుబడి పెంపు పద్ధతులు, కోత మరియు మార్కెటింగ్ వంటి అంశాలను సవివరంగా వివరించారు. శిక్షణలో ప్రాక్టికల్ పద్ధతులకు కూడా ప్రాధాన్యం ఇవ్వడంతో పాల్గొన్న వారు సులభంగా అర్థం చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, పుట్టగొడుగుల సాగు తక్కువ పెట్టుబడితో ప్రారంభించి మంచి లాభాలను అందించే వ్యాపారంగా మారుతోందని తెలిపారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఇటువంటి అనుబంధ వృత్తులను చేపడితే ఆదాయం రెట్టింపు అవుతుందని సూచించారు. ముఖ్యంగా మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా పుట్టగొడుగుల యూనిట్లు స్థాపించి కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవచ్చన్నారు.

అలాగే ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని గ్రామీణ యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.



శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను అమలు చేస్తే గ్రామ స్థాయిలోనే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, నిరుద్యోగ సమస్యకు కొంతవరకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పాల్గొన్న భాగ్యలక్ష్మి, బాలస్వామి మాట్లాడుతూ, ఈ శిక్షణ తమకు ఎంతో ఉపయోగపడిందని, త్వరలోనే పుట్టగొడుగుల సాగును ప్రారంభించాలని భావిస్తున్నామని తెలిపారు. గ్రామపంచాయతీ సెక్రెటరీ, వార్డు సభ్యులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ ఇలాంటి శిక్షణలను తరచూ నిర్వహించాలని కోరారు. శిక్షణ పూర్తి చేసిన వారందరికీ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడుతున్నాయని, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గురుకులాల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**-జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి సుధాకర్**

**కామారెడ్డి, రూరల్ మార్చి 23 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా కామారెడ్డి పట్టణంలోని 13వ వార్డుకు చెందిన కొత్తపల్లి సుధాకర్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు గుడిసె పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల విద్యా వ్యవస్థ అభివృద్ధి దిశగా ముందడుగు వేయాలనే ఉద్దేశంతో ఈ నియామకం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కొత్తపల్లి సుధాకర్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి కీలకమైన బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురుకుల పాఠశాలలు పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తున్నాయని, అలాంటి విద్యాసంస్థల అభివృద్ధి కోసం తాను అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా హాస్టల్ సదుపాయాలు, భోజన నాణ్యత, తాగునీరు, పరిశుభ్రత, భద్రత వంటి అంశాల్లో మెరుగులు దిద్దేందుకు సంబంధిత అధికారులతో చర్చలు జరిపి చర్యలు తీసుకుంటానని తెలిపారు. అలాగే గురుకులాల్లో మౌలిక వసతుల లోపాలను గుర్తించి వాటి అభివృద్ధి కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా పర్యవేక్షణ చేస్తానన్నారు.



గురుకుల విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా రాణించేలా ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు సమన్వయంతో పనిచేసే వాతావరణాన్ని నెలకొల్పడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలల ప్రతిష్టను మరింత పెంచుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని అవసరమైన సదుపాయాలు కల్పించడం కోసం నిరంతరం కృషి చేస్తానని కొత్తపల్లి సుధాకర్ స్పష్టం చేశారు.

# తీర్మాన్ పల్లి లో జాతీయ పశు వ్యాధి నియంత్రణ

**-వ్యాక్సిన్ వేయడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుదల డాక్టర్ సూచన**

**-8 వ దశ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప సర్పంచ్**

**సదాశివనగర్, మార్చి 23 (ప్రజాజ్యోతి)**

జాతీయ పశువ్యాధి నియంత్రణలో భాగంగా ఫుడ్ అండ్ మౌత్ వాక్సినేషన్ కార్యక్రమాన్ని సోమవారం తీర్మాన్ పల్లి గ్రామంలో నిర్వహించారు.

ఉప సర్పంచ్ మారా రమేష్ రెడ్డి. మండలం పశు వైద్యాధికారి డాక్టర్ రాంప్రసాద్. పాల కేంద్రం ప్రెసిడెంట్. 8 వ దశ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ ఫుడ్ అండ్ మౌత్ వ్యాధులు పశువుల లో వేగంగా వ్యాపించే వైరల్ వ్యాధి అని దీనివలన పాలు తగ్గడం పెరుగుదల తగ్గడం వంటి సమస్యలు రావడం వలన రైతులకు భారీ ఆర్థిక నష్టం కలుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 145 పశువులకు టీకాలు వేయడం జరిగింది టీకాలు వేసిన ప్రతి పశువు వివరాలు భారత్ పశుదాం యాప్ ద్వారా నమోదు చేయడం జరిగింది అలాగే పశువుల యజమానులు రిజిస్టర్ మొబైల్ నెంబర్లకు ఓటీపీ పంపించి ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయడం తద్వారా డేటా నమోదు పారదర్శకంగా నిర్వహించబడింది అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ అహల్య. ఓ ఎస్ సాయి. గోపాల మిత్రులు కాశిరెడ్డి. రాజేశ్వర్. మురళి. పాడి రైతులు నా రెడ్డి నర్సారెడ్డి. గడ్డమీద ప్రసాద్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి పనులను పరిశీలించిన సర్పంచ్



**కామారెడ్డి, రూరల్ మార్చి 23 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం క్యాసం పల్లి తండాలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ సోమవారం ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అడిగి తెలుసుకొని, కూలీలకు అవసరమైన సౌకర్యాలపై ఆరా తీశారు.

ప్రస్తుతం రోజుకు సుమారు 10 నుంచి 20 మంది వరకు ఉపాధి కూలీలు పనుల్లో పాల్గొంటుండగా, ఈ వారం మొత్తం 70 నుంచి 80 మంది కూలీలు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. కూలీలకు సమయానికి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ విస్లావత్ మంగ్య, ఉప సర్పంచ్ సంధ్య, గ్రామ సెక్రటరీ నాగరాణి తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఉపాధి పనులను మరింత విస్తరించి, ఎక్కువ మందికి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు.

## గాంధారిలో హిందూ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

**ఏప్రిల్ 3న భారీ 'హిందూ సమ్మేళనం'**



**గాంధారి, మార్చి 23 (ప్రజాజ్యోతి)**
హిందూ ధర్మ పరిరక్షణ, సమాజ ఐక్యత లక్ష్యంగా గాంధారి మండల కేంద్రంలో వచ్చే నెల ఏప్రిల్ 3వ తేదీన భారీ స్థాయిలో 'హిందూ సమ్మేళనం' నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని హరాలే గార్డెన్స్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమ్మేళనానికి హిందూ సమ్మేళన సమితి-గాంధారి ఉప మండలం విస్తృత ఏర్పాట్లు చేపడుతోంది. కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సోమాయప్ప బసవ లింగప్ప సంస్థాన్ మఠాధిపతి బిచ్కుంద స్వామీజీ పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందించనున్నారు. ధార్మిక చింతన, సమాజ శ్రేయస్సుపై ఆయన మార్గదర్శనం చేయనున్నారు. ముఖ్య అతిథిగా ఆరోగ్య భారతి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ రాంసింగ్ హాజరుకానుండగా, ఆర్‌ఎస్‌ఎస్ ఇందూర్ విభాగ కార్యవాహ రాజులవార్ దిగంబర్ జీ ముఖ్య వక్తగా పాల్గొని హిందూ ధర్మ విశిష్టతపై ప్రసంగించనున్నారు. కులాలు, ప్రాంతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా హిందువులందరూ ఐక్యంగా ఉండాలని, దేశాన్ని 'విశ్వగురువు'గా నిలబెట్టే దిశగా ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాదం వితరణ ఉంటుందని తెలిపారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని అధ్యక్షులు హరాలే రావుసాహెబ్ రావు, కామారెడ్డి భాస్కర్ గౌడ్, కార్యదర్శి వడ్ల సిద్ధి రాములు, కోశాధికారి అర్ల శంకరరావు తదితరులు హిందూ బంధువులను సాదరంగా ఆహ్వానించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ లో హిందూ సమ్మేళన సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సహకార రైతుల మహాజనసభ

**రామారెడ్డి మార్చి 23 (ప్రజా జ్యోతి)**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అడ్లూరు ఎల్లారెడ్డి సంఘ పరిధిలో ఉన్న సంఘ సభ్యులు నేడు సహకార సంఘం ఆవరణలో మహాజనసభ ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిర్వాహకులు తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి సంఘ సభ్యులు సకాలంలో కార్యక్రమానికి విచ్చేసి సంఘం యొక్క బలోపేతానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రణాళికలు, అభివృద్ధి సూచికలు, రైతుల లాభదాయకమైన, అభివృద్ధి బాటకు తీసుకోవాల్సిన నిర్ణయాలపై అభిప్రాయాలు, సూచనలు, సహకార సంఘం యొక్క అభివృద్ధి పురోగతిని తెలుసుకోవాలని, ఈ యొక్క కార్యక్రమానికి సంఘ సభ్యులు సకాలంలో కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంస్థ నిర్వాహకులు తెలిపారు.

# వీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి

## షాహిద్ భగత్ సింగ్ రాజగురు సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతి

**రామారెడ్డి మార్చి 23 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామములో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి, భారత దేశ విముక్తి కోసం బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా పోరాడుతూ నూనూగు మీసాల నవ యవ్వన వయస్సులో ఉరికొయ్యలకు వేలాడిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని, వారి పోరాట స్ఫూర్తి నేటి విద్యార్థి ,యువతకు స్ఫూర్తిదాయకమని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్ రమేష్ అన్నారు.సోమవారం మద్దికుంటలోని భగత్ సింగ్ విగ్రహానికి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆధ్వర్యంలో పూల మాల వేసి నివాళులు హార్పించారు. భారత జాతీయోద్యమ వీరులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించారు.సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్ రమేష్

ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత జాతీయ ఉద్యమ వీరుల ఆకాంక్షలను పూర్తిగా విస్మరిస్తూ దేశ సార్వభౌమత్వాన్ని అమెరికా అగ్రరాజ్యానికి తాకట్టు పెడుతూ, దేశ సంపదను స్వదేశీ ,విదేశీ కార్పోరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 79 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో ప్రభుత్వాలు దేశం లోని పేదలకు ఉచితంగా నాణ్యమైన సమాన విద్య ,వైద్యాన్ని అందించడం లో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. మోడీ ప్రభుత్వం దేశంలోని రాజ్యాంగ బద్ధ సంస్థలను చెప్పు చేతుల్లో పెట్టుకొని దేశ సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తూ, పౌరుల ప్రజాస్వామిక హక్కులను, భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తిని, దేశ లౌకిక వ్యవస్థను విచ్చిన్నం చేసే కుట్రలకు పాల్పడుతున్నదన్నారు. ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సల్స్ అంటూ అన్యాయంగా ముద్ర వేసి అక్రమంగా జైల్లో నిర్బంధిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో నూతన జాతీయ విద్యా విధానం- 2020 అమలు పేరిట విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం ,ప్రశ్నించే తత్వం కొరవడుతున్నదని, పాఠ్యపుస్తకాల్లో నుంచి జాతీయ ఉద్యమ వీరుల పోరాట త్యాగాలను, సమానత్వాన్ని బోధించే సోషలిస్టు భావాలను, డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాలను తొలగించి, కుల,



మత, మనువాద, అశాస్త్రీయ భావాలను ప్రవేశ పెట్టడంతో విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం ,ప్రశ్నించే తత్వం కొరవడి మత భక్తియే దేశభక్తి అనే భ్రమలను భావి భారత పౌరులకు కల్పిస్తున్నారని తీవ్రంగా ఆక్షేపించారు.

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించి కేవలం 8. 23% నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నదని , గత నాలుగు సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఇవ్వవలసిన పెండింగ్ స్కాలర్షిప్ ,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

నేటి విద్యార్థి, యువత భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో విద్య ,ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పోరాడాలని, ఇరాన్ పై ఇజ్రాయిల్ -అమెరికా కొనసాగిస్తున్న యుద్ధోన్మాధ దాడులను ఖండించాలని, దేశంలో రోజురోజుకు పెట్రేగిపోతున్న కుల, మతోన్మాద పాసిజాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కోశాధికారి కిషోర్, మండల నాయకులు బి. బాలయ్య, ప్రసాద్,పి . ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ 95వ వర్ధంతి నిర్వహణ

**బాన్సువాడ ఆర్‌సి, మార్చి 23 (ప్రజా జ్యోతి)**

బీర్కూర్ మండల కేంద్రంలోని మల్లాపూర్ ఎక్స్ రోడ్‌లో ఉన్న భగత్ సింగ్ చౌరస్తాలో భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా పిడిఎస్‌యు (ఎస్) ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు.

అదేవిధంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కూడా భగత్ సింగ్ చౌరస్తాలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా పిడిఎస్‌యు (ఎస్) జిల్లా అధ్యక్షుడు ఎన్. బాలరాజ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు మియాపురం శశికాంత్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను పణంగా పెట్టి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు.

యువత ఈ మహానుభావులను ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ధైర్యంగా పోరాడాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మియాపురం శశికాంత్, టీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మావురం శ్రీకాంత్,



పిడిఎస్‌యు (ఎస్) నాయకులు సాయి, శేఖర్, సాయి కుమార్, గ్రామ నాయకులు యమ రాములు, కోరిమె రఘు, పృథ్వి, బాలకృష్ణ, సంబపూర్ రవికుమార్, బోగాడమిది సాయిలు, మానేపురం సాయికుమార్, కుతడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్‌లో ఇంటర్సెప్టర్ వాహనం ప్రారంభం

### శాంతిభద్రతల పర్యవేక్షణ, నేరాల నియంత్రణకు వినియోగం

**నిజామాబాద్ రూరల్: మార్చి 23 (ప్రజా జ్యోతి )**

నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం ఇంటర్సెప్టర్ వాహనాన్ని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఈ ఆధునిక వాహనం ధర్నాలు, ఆందోళనలు వంటి సందర్భాల్లో శాంతిభద్రతలను పర్యవేక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే నేరాల నియంత్రణలో, వేగవంతమైన స్పందనలో ఈ వాహనం పోలీసులకు మరింత సహాయపడుతుందని చెప్పారు. పోలీసు శాఖను సాంకేతికంగా మరింత బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన భద్రతా సేవలు అందించడం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇంటర్సెప్టర్ వాహనం ప్రవేశంతో నగరంలో శాంతిభద్రతల పర్యవేక్షణ మరింత బలోపేతం అవుతుందని పోలీసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (ఏ.ఆర్) రామచంద్రరావు, ఏసీపీ ప్రకాష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు (ఎం.టి.ఓ) శేఖర్ బాబు, (అడ్మిన్) ధరణి కుమార్, (వెల్ఫేర్) సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉమెన్స్ పవర్ ఉత్తమ అవార్డు అందుకున్న ఇందుప్రియ



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 23. (ప్రజాజ్యోతి)**

హైదరాబాద్ రవీంద్రభారతి లోని సోమవారం ఏర్పాటు చేసిన శివంగి ఉమెన్స్ పవర్ ఉత్తమ అవార్డును అందుకున్న మాజీ మున్సిపల్ చెర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఉత్తమ ఆత్మీయ పురస్కారాలు ఏర్పాటు చేశారని తెలియజేశారు.

## నేడు సహకార రైతుల మహాజనసభ



**సదాశివనగర్, మార్చి 23 (ప్రజాజ్యోతి)**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అడ్లూర్ ఎల్లారెడ్డి సంఘ పరిధిలో ఉన్న సంఘ సభ్యులు నేడు సహకార సంఘం ఆవరణలో మహాజనసభ ఉదయం 10:30 నిమిషాలకు ప్రారంభమవుతుందని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిర్వాహకులు తెలిపారు ఈ యొక్క కార్యక్రమానికి సంఘ సభ్యులు సకాలంలో కార్యక్రమానికి విచ్చేసి సంఘం యొక్క బలోపేతానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రణాళికలు, అభివృద్ధి సూచికలు, రైతుల లాభదాయకమైన, అభివృద్ధి కార్యక్రమాలకు నిర్ణయాలపై అభిప్రాయాలు, సూచనలు,సహకార సంఘం యొక్క అభివృద్ధి పురోగతిని తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రథమిక వ్యవసాయ సహకార సంఘ సభ్యులు సకాలంలో కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంస్థ నిర్వాహకులు తెలిపారు.

## రాజేందర్ జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం

### తండ్రి జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభించిన కుమారుడు

**సదాశివనగర్, మార్చి 23 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో కమ్మరి రాజేందర్. జ్ఞాపకార్థం కుమారుడు రత్నాకర్. తండ్రి రాజేందర్. జ్ఞాపకార్థం చలివేంద్రం ఘనంగా ప్రారంభించారు. రత్నాకర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు చల్లని నీరు అందించాలని ఉద్దేశంతో మా తండ్రిగారి జ్ఞాపకార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రియాంక-సుభాష్ రెడ్డి ఉప సర్పంచ్ గుర్రపు లింగం. వివిధ శాఖల డైరెక్టర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ విశ్వవిద్యాలయంలో కే. సతీష్‌కు పీహెచ్‌డీ ప్రదానం

**బోటనీ విభాగంలో పరిశోధనకు మెప్పు – వైవా వోస్ విజయవంతం**

**నిజామాబాద్ రూరల్: మార్చ్, 23 (ప్రజా జ్యోతి )**

తెలంగాణ విశ్వవిద్యాలయం బోటనీ విభాగంలో కే. సతీష్‌కు సోమవారం పీహెచ్‌డీ డాక్టరేట్ ప్రదానం చేయబడింది. ఆచార్య బి. విద్యవర్ధిని పర్యవేక్షణలో ఆయన "సోలానం జాన్తోకర్పం యొక్క పెరుగుదల మరియు దిగుబడిపై బ్రాసీనోస్టెరాయిడ్స్ మరియు సాలిసిలిక్ యాసిడ్ ప్రభావం" అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ఈ పరిశోధనకు సంబంధించి సైన్స్ కళాశాల సెమినార్ హాల్లో వైవా వోస్ (మౌఖిక పరీక్ష) నిర్వహించారు. ఈ పరీక్షకు ఉస్మానియా విశ్వవిద్యాలయం బోటనీ విభాగ ఆచార్య ఎస్. సీతారాం రావు ఎక్స్టర్నల్ ఎగ్జామినర్‌గా హాజరై, అభ్యర్థిని పలు ప్రశ్నలు అడిగి సమగ్రంగా పరీక్షించారు. ఆయన సమాధానాలపై సంతృప్తి వ్యక్తం చేసి అభినందించారు. సతీష్ చేసిన పరిశోధన బోటనీ రంగంలో కొత్త దిశగా మార్గ నిర్దేశం చేస్తుందని అధ్యాపకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్పర్సన్ ప్రొఫెసర్ ఎం. అరుణ, బోటనీ విభాగపతి డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్ అలీమ్



ఖాన్, సైన్స్ డీన్, కంట్రోలర్ ఆచార్య కె. సంపత్ కుమార్ పాల్గొన్నారు. అలాగే కాంట్రాక్ట్ అధ్యాపకులు డాక్టర్ డి. శ్రీనివాస్, వి. జలంధర్‌తో పాటు ఇతర విభాగాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఎమ్మెల్యేను కలిసిన డోర్నకల్ గ్రామపంచాయతీ సర్పంచ్

**ఇందల్వాయి. ( ప్రజా జ్యోతి ) మార్చి. 23**

ఇందల్వాయి మండలంలోని డోన్కల్ గ్రామపంచాయతీ పరిధిలోని కొటాలపల్లి గ్రామానికి రోడ్ సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ రోహిత్ గౌడ్ ఎమ్మెల్యేలు కలిసి వినతి పత్రం సమర్పించారు గ్రామ ప్రజలకు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది పి ఆర్ డిపార్ట్మెంట్ తరఫున మాకు రోడ్ సాంక్షన్ చేసి ఇవ్వగలరని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామానికి సరైన రహదారి లేకపోవడంతో ప్రజలు తిరిగి ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా వర్షాకాలం రాకపోకలు పూర్తిగా దెబ్బతింటున్నయని సర్పంచ్ వివరించారు. ఈ నేపథ్యంలో దునికల్ నుండి కొట్టాలపల్లి వరకు తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయన ఎమ్మెల్యేను కోరడమైనది. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యను గమనించి వీలైనంత త్వరలో రోడ్డు పనులు ప్రారంభించి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులతో చెప్పడమైనది. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే స్పందన పై సంతృప్తి వ్యక్తం చేస్తూ త్వరలో తమ గ్రామానికి రహదారి సౌకర్యం కలుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు



# గడ్కోల్ రైతు వేదికలో వార్డ్ సభ్యులకు శిక్షణ ప్రారంభం

**మూడు విడుతలుగా శిక్షణ – పారిశుద్ధ్యం, ప్రవర్తనా మార్పుపై అవగాహన**

**నిజామాబాద్ రూరల్: మార్చ్, 23 (ప్రజా జ్యోతి )**

సిరికొండ మండలంలోని గడ్కోల్ రైతు వేదికలో గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులకు సోమవారం శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో కె.ఆర్. మనోహర్ రెడ్డి ప్రారంభించారు.

మొదటి విడతలో చీమన్‌పల్లి (10), హుస్సేన్‌నగర్ (10), కొండాపూర్ (10), చిన్న వాల్గోట్ (8), ధూప్య తాండ (8), గడ్డమీద తండా (8), ముసీన్‌నగర్ (8), పాకాల (8), జగదాంబ తండా (6), కుర్దుల్‌పేట్ (6), సర్పంచ్ తాండ (6) గ్రామాల నుండి మొత్తం 88 మంది వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ట్రైనర్ నరేష్ పారిశుద్ధ్యం ప్రాముఖ్యత, ప్రవర్తనా మార్పు (బిహేవియర్ చేంజ్) అంశాలపై వివరించారు. గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపర్చడంలో వార్డ్ సభ్యుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రైనర్లు నరేష్, నాగేష్, బాలకృష్ణతో పాటు అధికారులు పాల్గొన్నారు. ప్రతి విడతలో 88 మంది సభ్యులకు ఐదు రోజుల పాటు శిక్షణ అందిస్తామని




అధికారులు తెలిపారు. శిక్షణలో పాల్గొనే వారికి ఉదయం, సాయంత్రం అల్పాహారం (స్నాక్స్, టీ)తో పాటు మధ్యాహ్న భోజనం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యం, సమర్థవంతమైన పాలనలో వార్డ్ సభ్యులు మరింత చురుకుగా పనిచేయనున్నారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# స్వాతంత్ర సమరయోధులకు ఘన నివాళులు

**దర్పల్లి: మార్చి/23 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో బీసి ఎస్సీ ఎస్టీ జేఏసి ఆధ్వర్యంలో మహాత్మగాంధి చౌక్ వద్దా భగత్ సింగ్, శివరామ్ రాజ్ గురూ, సుఖ్ దేవ్ స్వాతంత్ర సంగ్రామా సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. సంధర్భంగా వారు మాట్లాడుతూ, షహీద్ భాగత్ సింగ్ 1931 మార్చి 23న లాహోర్ సెంట్రల్ జైల్‌లో ఉరి శిక్ష అమలు చేయబడి వీర మరణం పొందారు. అప్పటికి ఆయన వయస్సు కేవలం 23 సంవత్సరాలు మాత్రమే. బ్రిటిష్ అధికారులు భాగత్ సింగ్‌పై "సెంట్రల్ అసెంబ్లీ బాంబు పేలుడు (1929)" మరియు "లాహోర్ కన్‌స్పిరసీ కేసు" కేసుల్లో నేరం మోపారు. ఈ కేసుల్లో ఆయన వంటి విప్లవకారులు "హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ (హెచ్ఎస్ఆర్ఏ) కు చెందినవారిగా గుర్తించబడ్డారు. తుదిలో భాగత్ సింగ్, శివరామ్ రాజగురు, సుఖ్‌దేవ్ లకు ఉరి శిక్ష విధించారు. మొదట ఉరి శిక్ష ఉదయం 7:30 గంటలకు నిర్ణయించారు. కానీ బ్రిటిష్ ప్రభుత్వం దాన్ని ముందుగా రాత్రి 7:30 గంటలకే అమలు చేసింది, తిరుగుబాటు భయంతో జనం సమావేశాలను తప్పించే ప్రయత్నంగా బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా వ్యవహరించిన విప్లవ నాయకులను దృష్టిలో వుంచుకోని ఆ రాత్రి జైల్ లోపల భాగత్ సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్ లు "ఇన్‌కిలాబ్ జిందాబాద్" వంటి నినాదాలు చేస్తూంటే విప్లవం ప్రజలలో ప్రభలించునని ముందస్తుగానే ఉరి తీయించారు.

మరణం ప్రభావం

భాగత్ సింగ్ మరణం దేశమంతటా తీవ్ర ఆవేదన, ఆగ్రహం కలిగించింది. 1931 మార్చి 23ను భారతదేశంలో "అమరవీరుల దినోత్సవం" మార్టిర్స్ డేగా జరుపుకోవడం ప్రారంభమైంది. ఆయన మరణం తర్వాత "షహీద్ భాగత్ సింగ్" అనే బిరుదుతో ప్రసిద్ధమై, భారతీయ స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రసిద్ధ విప్లవ మూర్తిగా చరిత్రలో నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా ధర్పల్లి బీసి ఎస్టీ ఎస్సీ జేఏసి కన్వీనర్ సంబేటి సుమన్, వైస్ కన్వీనర్ చెలిమేల నర్సయ్య, ఎల్ఐసీ ఎజెంట్ వడ్ల బాలయ్య, కర్క పెద్ద బాల్ రెడ్డి, మహిపాల్, మచ్చ రఘురాం తదితరులు పాల్గొన్నారు.




# భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నివాళులు

**–విప్లవ వీరుల పోరాట స్ఫూర్తి యువతకు మార్గదర్శకం**

నిజామాబాద్ రూరల్: మార్చ్, 23 (ప్రజా జ్యోతి)

సిరికొండ మండలంలోని గడ్కోల్, కొండాపూర్ గ్రామాల్లో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో విప్లవ వీరులు భగత్ సింగ్, శివరామ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్ థాపర్ల 95వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి, అమరవీరుల త్యాగాలను స్మరించారు. కార్యక్రమానికి సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు, స్థానిక నాయకులు హాజరయ్యారు. మండల నాయకులు ఇ. రమేష్ మాట్లాడుతూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ నవయవ్వనంలోనే ప్రాణత్యాగం చేసిన వీరుల త్యాగాలు అమూల్యమైనవని పేర్కొన్నారు. వారి పోరాట స్ఫూర్తి నేటి విద్యార్థి, యువతకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.

దేశంలో ప్రస్తుతం అమలవుతున్న విధానాలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామిక విలువలను దెబ్బతీస్తోందని విమర్శించారు. పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ప్రజల హక్కులు క్షీణిస్తున్నాయని అన్నారు. అలాగే విద్యా రంగంలో నూతన విధానాల వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం తగ్గిపోతుందనే ఆందోళన వ్యక్తం చేశారు. పాఠ్యపుస్తకాలలో చారిత్రక, శాస్త్రీయ అంశాలను తగ్గించడం వల్ల యువతలో విమర్శనాత్మక ఆలోచన తగ్గిపోతుందని పేర్కొన్నారు. పీవైఎల్ రాష్ట్ర నాయకులు కె. ఆశిస్ మాట్లాడుతూ, యువత భగత్‌సింగ్ వంటి విప్లవ వీరుల స్ఫూర్తితో విద్య, ఉద్యోగ అవకాశాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సమాజంలో పెరుగుతున్న కుల, మత విభేదాలను అరికట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐయుకెఎస్ సంయుక్త జిల్లా కోశాధికారి ఎం. లింబాద్రి, డివిజన్ నాయకులు ఎం. నారగౌడ్, మండల నాయకులు కట్ట రాములు, నిమ్మల రాములు, ఎం. భూమాగౌడ్, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. అనిస్, ఏఐపికెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జె. బాల్ రెడ్డి, సహాయకార్యదర్శి ఎం. సాయరెడ్డి, కె. రాంజీ, పీవైఎల్ నాయకులు బి. నర్సయ్య, బి. అక్షయ్ పాల్గొన్నారు. విప్లవ వీరుల త్యాగాలు, ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా సమాజంలో సమా నత్వం, న్యాయం సాధ్యమవుతాయని నాయకులు పేర్కొన్నారు.

